## మార్పులను శరవేగంగా అందిపుచ్చుకోవాలి



మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌లో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

**మేడిపల్లి:** సైన్స్ ఫెయిర్లతో విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక పరిశోధన పట్ల ఆసక్తి పెరుగుతుంది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి, హెచ్‌ఎం సత్యప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు మిలన్, రఘు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ



**కుషాయిగూడ:** మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ ఇందిరానగర్ కట్టమైసమ్మ ఆలయం వద్ద సాక్షి గణపతి సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానికులు నవీన్‌గౌడ్, పూస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచింపజేసే నమూనాలు



బచ్‌పన్ అకాడమిక్ హైట్స్‌లో సైన్స్ ఫెయిర్‌ను తిలకిస్తున్న స్కూల్ రీజనల్ డైరెక్టర్ రూపరెడ్డి

**మేడిపల్లి:** మేడిపల్లి బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ స్కూల్లో శనివారం సైన్స్ ఫెయిర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ రీజనల్ డైరెక్టర్ రూపరెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ కౌశిక్‌రెడ్డి పాల్గొని విద్యార్థులు చేసిన పలు నమూనాలను తిలకించారు. ఆయన మాట్లాడుతూ నమూనాలు ఆలోచింపజేసేలా ఉన్నాయని, విద్యార్థుల ఆలోచనలకు పదును పెట్టి ముందుకు సాగాలని వారు కోరారు. ప్రిన్సిపల్ జ్యోత్స్నదేవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ:** కాలనీల అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం, ఇందిరానగర్ కాలనీ సంక్షేమ సంఘాలు రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను శనివారం స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధులుగా వ్యవహరించాలన్నారు. కాలనీల సమస్యలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువచ్చి సమన్వయం చేసుకోవాలన్నారు. ఐక్యంగ ఉంటూ కాలనీ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చక్రిపురం కాలనీ అధ్యక్షుడు మొగిలి రాఘవరెడ్డి, ప్రధాన కార్యదరిశ బుచ్చిరెడ్డి, అనినాష్, భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మల్లారెడ్డి, శ్రీరాం బేకరి యజమాని విజయ్‌కుమార్‌రెడ్డి, కొండారెడ్డి, ఆకుల ఆంజనేయులు, సంతోష్‌గుప్తాతో పాటు అనిల్ ముదిరాజ్ పాల్గొన్నారు.

**యూజీడీ పనులు ప్రారంభం..**

చర్లపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్, ఆఫీసర్స్ కాలనీల్లో నూతనంగా నిర్మించ తలపెట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం చేపట్టి మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామన్నారు. దశలవారిగా మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, నేమూరి మహేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, రెడ్డినాయక్ పాల్గొన్నారు.

**యువత సామాజిక సేవలో పాల్గొనాలి**

**రామంతాపూర్:** సాయికృష్ణ కాలనీకి చెందిన సామాజిక వేత్త బురాడ బాలకృష్ణ సమాజంలోని పేదలకు వృద్ధులకు అందజేస్తున్న సేవలను గుర్తించి సేవరత్న సంస్థ అధ్యక్షుడు సురేందర్ బాలకృష్ణకు విశిష్ట సేవ రత్న అవార్డు, ప్రశంసా పత్రం జారీ చేశారు. ఈ మేరకు శనివారం అవార్డును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతులమీదుగా బాలకృష్ణకు అందజేశారు. బీఆర్ఎస్ నేతలు సర్వబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**అన్నపూర్ణ కాలనీలో ఎమ్మెల్యే పర్యటన**

**మల్లాపూర్:** నాచారం డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో శనివారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్‌తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. సీసీ రోడ్డు కోసం రూ.47 లక్షలు మంజూరైన నిధులతో అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ నుంచి పోచమ్మ గుడి, లక్ష్మీస్టార్స్ గోడ వరకు వేయాల్సిన రోడ్డును ఆరు నెలలుగా వేయడం లేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి రోడ్డు వేయాలని ఆదేశించారు. బీఆర్ఎస్ నేతలు మల్లేష్ యాదవ్, భూపాల్‌రెడ్డి, విఠల్ యాదవ్, అంజి, యాదగిరి, అశ్రూ, అర్జున్ శివ, రమేష్ గౌడ్, ప్రీతి పాల్గొన్నారు.



బాలకృష్ణకు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**లక్ష్యసాధనకు నిరంతరం కృషి అవసరం**

ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ దత్తాత్రేయనగర్‌లోని శ్రీచైతన్య ఒలింపియాడ్ స్కూల్ యాజమాన్యం రూపొందించిన కేలండర్‌ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ పెద్దింటి బుచ్చిరెడ్డి, ప్రిన్సిపాల్ సాయిరాంరెడ్డి, మౌనికరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రతి దరఖాస్తును స్వీకరించాలి**

ఆరు గ్యారంటీల పథకాల కోసం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ వార్డు కార్యాలయం వద్ద ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. డీఈ రూప, వార్డ్ ఆఫీసర్ రాజుగౌడ్, వెంకటేష్, ఊర్మిళ, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



చక్రిపురం సంక్షేమ సంఘం కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



నాచారం డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



దత్తాత్రేయనగర్‌లో కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్, ఎమ్మెల్యే

## సంక్షేమ పథకాలతో లబ్ధి పొందాలి



ప్రజాపాలన కేంద్రాన్ని సందర్శించిన పరమేశ్వర్‌రెడ్డి

**రామంతాపూర్:** కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి స్థానిక గణేష్‌నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరుగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. అమార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంది ఆగిరెడ్డి, బాలయ్య, రఘుపతి, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకల పంపిణీ



క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న పాస్టర్స్

**ఉప్పల్:** ఉప్పల్ చర్చస్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ గోన ఫిలిప్స్ ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ స్వరూప్‌నగర్‌లోని హూరేబు మినిస్ట్రీస్‌లో నిర్వహించిన క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ నేత మందుముల పరమేశ్వర్‌రెడి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. కార్యక్రమంలో గజ్జె వెంకటరెడ్డి, సంపత్, వసంత్ కుమార్, డా.సాలోమెను, జంపాల శ్రీనివాస్, అనిల్, జరుషలేమ్ మత్తయ్య పాల్గొన్నారు.

## కేలండర్ ఆవిష్కరణ



**గౌతంనగర్:** ఇందిరానెహ్రూనగర్‌కు చెందిన తెలంగాణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం కేలండర్‌ను శనివారం ఇందిరానెహ్రూనగర్‌లో ఆవిష్కరించారు.

# క్రైం రేటు.. పైపైకి..

- ఉప్పల్‌లో పెరిగిన నేరాలు
- 150కి పైగా సైబర్ మోసాలు
- గతేడాదితో పోలిస్తే.. అధికం..
- అన్ని పీఎస్‌ల్లోనూ అదే పరిస్థితి

**ఉప్పల్ జోన్ బృందం:** కేవలం కొన్ని గంటల్లో 2023 సంవత్సరం ముగిసిపోతుంది.. 2024కు ప్రజలు పెద్ద స్వాగతం పలుకుతారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏడాది మాదిరి.. ఈ ఏడాది కూడా ఉప్పల్‌లో జరిగిన నేరాలు, నమోదైన కేసులు, శిక్షల వివరాలను పోలీసు అధికారులు వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే.. ఈ ఏడాది రాష్ట్రంలో క్రైం రేటు పెరిగింది. ముఖ్యంగా ఎన్నడూ లేనివిధంగా సైబర్ క్రైం మోసాలపై నేరగాళ్లు దృష్టి సారించారు. ఏకంగా ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దాదాపుగా 150కి పైగా సైబర్ నేరాలు చోటు చేసుకున్నాయి. గత సంవత్సరం 2022లో ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 1305 నేరాలు జరిగితే ఈ సంవత్సరం 1343 కేసులు నమోదయ్యాయి. దొంగతనాలు 247, హత్యలు 4, ఆత్మహత్యలు 39 ఉండగా అందులో మహిళలు ఏడుగురు, ఇద్దరు మైనర్లు ఉన్నారు. 213 మంది మిస్సింగ్ కేసులు నమోదు కాగా 201 మంది లభించినట్లు పోలీసులు తెలిపారు. 13 లైంగికదాడి కేసులు, 173 చీటింగ్ కేసులు, 124 రోడ్డు ప్రమాదాల్లో 18 వరకు మృతి చెందారు. మాదకద్రవ్యాల వినియోగం, మత్తుపదార్థాల విక్రయంలో 30 పైగా కేసులు నమోదు చేశారు. 110 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

**మేడిపల్లి పీఎస్‌లో పెరిగిన చీటింగ్ కేసులు**

మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 1360 కేసులు నమోదయ్యాయి. అత్యధికంగా చీటింగ్ కేసులు 246, దొంగతనాలు 120, రాత్రి దొంగతనాలు 63, మర్డర్‌లు 02, లైంగికదాడులు 19, రోడ్డు ప్రమాదం కేసులు 64, మిస్సింగ్‌లు 180 కాగా వాటిలో 150 ట్రేస్ చేశారు. ఇందులో మహిళ అదృశ్యం కేసులు 82 ఉన్నాయి. అగ్ని ప్రమాదాల కేసులు 03, గంజాయి 15 కేసులు, గేమింగ్ యాక్ట్ కేసులు 13, ఇతర కేసులు 329 నమోదయ్యాయి. మొత్తం రూ.1.59 కోట్ల సొత్తును దొంగిలించగా రూ.60 లక్షల సొత్తు రికవరీ అయ్యింది.

**నాచారంలోనూ పెరిగిన మిస్సింగ్ కేసులు**

నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరంలో 601 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 2023లో మొత్తం 666 కేసులు నమోదయ్యాయి. దీంతో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 65 కేసులు అదనంగా పెరిగాయి. అదృశ్యం కేసులు 144, రాత్రి దొంగతనాలు 08, సాధారణ దొంగతనాలు 64, కిడ్నాప్ 01, లైంగికదాడులు 12, మోసాలు 94, హత్యాయత్నాలు 01, రోడ్డు ప్రమాదాలు 116, అసహజ మరణాలు 39, కేసులు నమోదయ్యాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మిస్సింగ్‌లు, రోడ్డు ప్రమాదాలు, సాధారణ దొంగతనాలు, మోసాలు, కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. దాదాపుగా రూ.19.98 లక్షల విలువైన సొత్తు చోరీకాగా అందులో రూ.9.53 లక్షల సొత్తును రికవరీ చేశామని నాచారం ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

**కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో..**

కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టింది. 2022లో 1301 కేసులు నమోదు కాగా 2023లో 1140 కేసులు నమోదయ్యాయి. అలాగే చోరీ సొత్తు రికవరీ శాతం కూడా ఈసారి 70–90 నమోదైంది. అత్యధికంగా 196 చీటింగ్ కేసులు నమోదు కాగా 153 మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. రాత్రి సమయాల్లో ఇళ్లలో చోరీ జరిగిన ఘటనలు 20 కాగా సాధారణ దొంగతనాలు 101 నమోదయ్యాయి. 6 కిడ్నాప్, 12 లైంగికదాడులు, రెండు మర్డర్ కేసులతో పాటు రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ ఘటనలు 118, రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనలకు సంబంధించి 23 కేసులు నమోదయ్యాయి. అగ్ని ప్రమాదాలకు సంబంధించి ఈ ఏడాది 4 కేసులు నమోదైనట్లు ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది క్రైం రేటు తగ్గిందన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి



**ఉప్పల్:** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సెలవు దినాల్లో భాగంగా శనివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నాట్య గురువు శ్రీవిద్యా కిడంబి శిష్య బృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. రంగపూజ, మండూక శబ్దం, గణేశా, కౌతం, మూషిక వాహన, జతిస్వరం, లింగాష్టకం లాంటి అంశాలను ప్రణవి, హంసిని, చందన, సువర్షిణి, జ్యోతి, నూతన, కావ్య, ఛాయ, ఆద్వి, అవని ప్రదర్శించి మెప్పించారు.

## క్రికెట్‌లో సత్తాచాటిన విద్యార్థులు



**బోడుప్పల్:** బాబురావు సాగర్ గ్రౌండ్‌లో జరిగిన ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌లో పల్లవి మోడల్ స్కూల్ టీం సత్తా చాటినట్లు కోచ్‌లు సురేష్, వెంకట్ వెల్లడించారు. టోర్నమెంట్‌లో బెంగుళూరు, ఔరంగాబాద్, మహారాష్ట్ర, నాందేడ్, హైదరాబాద్ నుంచి 8 టీమ్‌లు పాల్గొన్నాయి. పోటీల్లో పల్లవి మోడల్ టీం కప్ గెలవగా క్రికెట్ టోర్నమెంట్ లీగ్ సభ్యులు వారిని అభినందించారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**మౌలాలి:** డివిజన్ ద్వారకామాయి కాలనీలో సీసీ రోడ్డు పనులను శనివారం కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. డీఈ వేదకుమారి, కాలనీ అధ్యక్షులు సుబ్బయ్య పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**మల్కాజిగిరి:** ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులందరికీ పథకాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఓల్డ్ నేరెడ్‌మెట్‌లోని అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సెంటర్‌ను ఆయన పరిశీలించారు. మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని కోరుకునే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా పాలన ఉండదని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జీఎన్వీ సతీష్‌కుమార్, గుండా నిరంజన్, సానాది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోమియో మెడికల్ కళాశాల వార్షికోత్సవం



**రామంతాపూర్:** ప్రధాన రహదారిలోని జేఎస్‌పీఎస్ ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కళాశాల వార్షికోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన టీఎస్ వీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. బీరప్ప, కార్పొరేటర్ కక్కిరేణి చేతన హాజరై ఉత్తీర్ణులైన వైద్య విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 8 కిలోల గంజాయి స్వాధీనం

**మల్కాజిగిరి:** మల్కాజిగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగం పరిధిలో శనివారం 8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు డీటీఎఫ్, ఎస్టీఎఫ్ బృందం తనిఖీలు చేసిన సమయంలో నేరెడ్‌మెట్ ఆర్‌కేపురం బ్రిడ్జి వద్ద ప్రయాణిస్తున్న కారులో ఆరు కిలోలు, మల్కాజిగిరి అనుటెక్స్ వద్ద ద్విచక్ర వాహనం మీద వెళ్తున్న ధూల్‌పేట్‌కు చెందిన అనిష్‌సింగ్ వద్ద 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ధన్‌రాజ్‌సింగ్ పరారయ్యాడని, ముగ్గురిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఏఎస్సై ముకుందరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు మోహన్‌బాబు, భరత్‌భూషన్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కేంద్రాల పరిశీలన



బోడుప్పల్‌లో ఫారాన్ని అందజేస్తున్న మేయర్, కమిషనర్



18వ డివిజన్‌లో మహిళలకు ఫారం అందజేస్తున్న కార్పొరేటర్

**బోడుప్పల్:** బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలను శనివారం మేయర్ సామల బుచ్చిరెడ్డి, కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. పలు డివిజన్‌ల్లో పర్యటించి దారఖాస్తుదారులు చెప్పే సమస్యలకు పరిష్కారం చూపారు. దరఖాస్తులు కొరత ఉందని, అవసరమైన వారే తీసుకుని జాగ్రత్తగా నింపాలని వారు సూచించారు.

**కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనను విజయవంతం చేయాలని 18వ డివిజన్ కార్పొరేటర్ పులకండ్ల హేమలతా జంగారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో మూడో రోజు ప్రజాపాలన కేంద్రాన్ని ఆమె సందర్శించి పరిశీలించారు. దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు.



# ఫ్యాషన్ వస్త్రాల వైపు యువత మొగ్గు



వస్త్ర దుకాణాన్ని ప్రారంభిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎండీ రాజమౌళి, డీఎస్ఎల్ వర్చుమాల్ ఎండి మనోజ్ అగ్రవాల్

**ఉప్పల్:** అన్ని వయస్సుల వారు ఫ్యాషన్ వైపు మొగ్గు చూపుతున్నారని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఎండీ రాజమౌళి అన్నారు. ఫ్యాషన్‌కు మారుపేరైన సెలబ్రిటీ వస్త్ర దుకాణాన్ని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ఎండీ రాజమౌళి, డీఎస్ఎల్ వర్చుమాల్ ఎండీ మనోజ్ అగ్రవాల్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాషన్‌కు నేటి యువత పెద్దపీట వేస్తోందని, అన్ని వయస్సుల వారి దృష్టి ఫ్యాషన్ రంగంవైపు ఉందన్నారు. దానికి అనుగుణంగా సరికొత్తగా దుస్తులను అందించే సంస్థలు మన్ననలుగుతున్నాయన్నారు. ఉప్పల్‌లో డీఎస్ఎల్ మాల్ సెలబ్రిటి షాపు ప్రారంభించడం అభినందనీయమన్నారు. అనంతరం సెలబ్రిటీ షాపు నిర్వాహకులు నవీన్ పోలెపల్లి, ప్రవీణ్ మాట్లాడుతూ అన్ని రకాల టాప్ బ్రాండెడ్ దుస్తులను అందిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 350 వరకు స్టోర్‌లు ఉన్నట్లు తెలిపారు. నమిత్ బ్రెట్ ఫెలీన్ డైలాన్ జాసన్ (మోడల్ నటుడు), సుశీల్ బోకాడియా తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి వసతిని మెరుగుపర్చండి



**మౌలాలి:** మౌలాలి డివిజన్ పిల్లి నర్సింగ్‌రావు కాలనీలో తాగునీటి వసతిని మెరుగుపర్చాలని ఐద్వా మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం జలమండలి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా అధ్యక్షురాలు మంగ మాట్లాడుతూ.. పిల్లి నర్సింగ్‌రావు కాలనీలో నీటి సరఫరా రెండు మూడు రోజుల గ్యాప్‌తో వదులుతున్నారని, అదికూడా లోప్రెషర్‌తో వస్తోందని, దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాజ్యలక్ష్మీ, లక్ష్మీ, నర్సమ్మ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌కు స్పందన

**కుషాయిగూడ:** జాతీయ న్యాయసేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆధ్వర్యంలో శనివారం మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. హైకోర్టు న్యాయమూర్తి రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సామ్‌కోషి, మెంబర్ సెక్రటరీ ఎస్.గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తుల సమక్షంలో 20 బెంచులు ఏర్పాటు చేసి 4,42,136 కేసులను పరిష్కరించి రూ.4,40,87199లను పరిహారంగా చెల్లించారు. ఇందులో 40 సివిల్ కేసులు కాగా 1,42,384 క్రిమినల్ కేసులు, 17 రోడ్డు ప్రమాదాలు, గృహహింస, చెక్‌బౌన్స్, లిటిగేషన్‌కు సంబంధించి 2,99,695 కేసులను పరిష్కరించారు. లోక్ అదాలత్‌లతోనే సత్వర న్యాయం జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు, డీసీపీ జానకి, అడిషనల్ కమిషనర్ అరవింద్ బాబు, రవీందర్, జిల్లా అదనపు న్యాయమూర్తి జె.విక్రమ్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి డి.కిరణ్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్ చంద్రావతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.